గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎ.రాజ శేఖర్ రెడ్డి

రిట్ పిటిషన్ నంబరు.2/2015

ఉత్తర్వు:

రంగారెడ్డి జిల్లాలోని హయాత్ నగర్ గ్రామం మరియు *మండలంలో* సర్వే నంబరు.93లోని పిటిషనరు ఇంటికి చేరే మార్గాన్ని మూసివేస్తూ 30 అడుగుల రోడ్డుపైన గోడ నిర్మాణం చేసే ప్రతివాదుల చర్య నిరంకుశమైనది గాను, చట్ట విరుద్ధమైనది గాను పిటిషనరు ఫ్లాట్ కి చేరే మార్గాన్ని మూసివేస్తూ గోడ కట్టవద్దని మూడు, నాలుగు ప్రతివాదులను ఆదేశించాల్సిందిగా కోరుతూ ఈ మాండమస్ పిటిషన్ దాఖలు చేశారు.

పిటిషనర్ వివరాల ప్రకారం తను రంగారెడ్డి జిల్లాలోని హయాత్ నగరం గ్రామం మరియు మండలంలోని సర్వే నెంబరు.93లో ఇంటి స్థలం నంబరు. 1/ఈ యజమాని మరియు స్వాధీనదారునని, తన ఇంటి స్థలం ఆదిత్యనగర్ రెసిడెన్షియల్ వెల్ ఫేర్ సొసైటీలోనిదని, దాని లే-ఔట్ (నమూనా పటం) చాలా కాలం క్రితమే ఆమోదించబడిందని మరియు కాలనీలో ఇళ్ల నిర్మాణాలు కూడా జరిగాయి.అక్కడికి సమీపంలోనే రంగారెడ్డి జిల్లా, హయాత్ నగర్ గ్రామంలోని 91 మరియు 92 సర్వే నెంబర్లలో ఉన్న కాలనీ ఇందులో నాలుగో ప్రతివాది రెండు సర్వే నెంబర్లు పక్కపక్కవే. ప్రధాన రోడ్డుకు అనుసంధాన మయ్యే రోడ్డు ఈ రెండు. ఈ రెండు సర్వే నంబర్ల నుంచి ముందుకు సాగుతుంది. నాలుగో ప్రతివాది సొసైటీలో ప్లాట్ నంబర్లు.113, 114, 213 మరియు 214 ప్రజా ప్రయోజనార్థం అనగా పార్కు, ఆసుపత్రి మరియు వినోద కార్యక్రమాల నిమిత్తం ప్రత్యేకించబడినవి. మునిసిపల్ చర్యకు ప్రతిగా ప్లాట్ నంబర్లు.113, 114, 213 మరియు 214 రక్షణ కల్పించాలని ఆదేశించాల్సిందిగా నాలుగో ప్రతివాది 2011 సంవత్సరంలో

డబ్ల్యు.పి.నంబరు.26900/2011 దాఖలు చేశాడు. 03.11.2011న ఈ కోర్టు సదరు రిట్ పిటిషన్ను పరిష్కరిస్తూ ప్రజా ప్రయోజనార్థం ప్రత్యేకించిన భూముల్లో ప్రవేశించడానికి ఎవరినీ అనుమతించవద్దని ప్రతివాదులను ఆదేశించింది. ఆ స్థితిలో, నాలుగో ప్రతివాది మూడో ప్రతివాదితో కలసి సర్వేనంబరు.93లోని పిటిషనర్ల ప్లాట్లలోకి వచ్చి రోడ్డు పొడవుతా కాలనిలోకి వెళ్లే మార్గంలోని రోడ్డును అనుసంధానించి సరిహద్దున గల రోడ్డును కట్ చేస్తూ కందకం తవ్వడం మొదలు పెట్టారు. పిటిషనర్లు మరియు ఇతరులు మూడు, నాలుగు ప్రతివాదులను సంప్రదించగా, ఒకవేళ పనులకు ఆటంకం కలిగిస్తే వాళ్లు క్రిమినల్ చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందంటూ వాళ్లని బెదిరించారు. వెంటనే, 05-11-2014 తేదీన పిటిషనర్లు ఇతరులతో కలసి పనిని నిలుపుదల చేయవలసిందిగా నివేదన పత్రం సమర్పించారు, కానీ వాళ్ల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఆ తర్వాత 30-12-2014 తేదీన మూడు, నాలుగు ప్రతివాదులకి చెందిన వ్యక్తులు యంత్రాలతో స్థలంలోకి వచ్చి బేస్మెంట్ మరియు గోడ కట్టేందుకు కందకం తవ్వే పనులు చేపట్టారు. వెంటనే 02-01-2015 తేదీన పిటిషనరు రెండో ప్రతివాదికి సర్వే నంబరు. 93లోని ప్లాట్ నంబరు.1లో జరుగుతున్న పనులను నిలుపుదల చేయాల్సిందిగా కోరుతూ ఒక ప్రతిని మూడో ప్రతివాదికి అందచేశారు.కానీ, ప్రతివాదుల నుండి ఎటువంటి స్పందన లేదు, అందువల్ల రిట్ పిటిషన్ దాఖలైనది.

07-01-2015. తేదీన ఈ *కోర్టు యధాపూర్వస్థితిని* మంజూరు చేసింది. ఈ రోజు విషయం కోర్టు ముందుకు రాగానే, రెండు, మూడు ప్రతివాదుల తరపున విద్యావంతుడైన స్టాండింగ్ కౌన్సిల్ (స్థాయీ న్యాయవాది) వాదనలు వినిపిస్తూ పనులన్నీ మునుపే ఆపామని, పిటిషనర్లు 05-11-2014న దాఖలు చేసిన నివేదన పత్రం పైన ఇంకా ఆ తర్వాత దాఖలు చేసిన తదుపరి 02-01-2015 తేదీ నివేదికపైన పిటిషనర్లు మరియు నాలుగో ప్రతివాదికి ముందుగా నోటీసులు జారీ చేసి ఆ తర్వాత తగు చర్యలు తీసుకుంటామని విన్నవించారు.

పై కారణాల రీత్యా డిప్యూటీ కమిషనర్, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, సర్కిల్ కె, ఎల్బీనగర్ సర్కిల్, హైదరాబాద్ (మూడో ప్రతివాది) పిటిషనర్ దాఖలు చేసిన నివేదన పత్రాన్ని నాలుగో ప్రతివాదికి నోటీసు జారీ చేసిన పిమ్మట పరిశీలించి తగ్గిన ఉత్తర్వులు జారీ చేయాల్సిందిగా ఆదేశించడమైనది.అప్పటి వరకు యధాపూర్వస్థితి పొడిగించడమైనది.

ఆ ప్రకారంగా, రిట్ పిటిషన్ పరిష్కరించడమైనది. ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

ఫలితంగా, ఇతర పిటిషన్లు ఏమైనా రిట్ పిటిషనులో మిగిలి ఉంటే వాటిని ముగించడమైనది.

ఎ. రాజశేఖర్ రెడ్డి, న్యాయమూర్తి

తేదీ.29.01.2015